సాకి : మామ నీవు గిట్ల గాబరా గిబర తత్తర గిత్తర సక్కర గిక్కరొచ్చి పడిపోతే....ఎ ....ఎ.....ఎ.....ఎ

నీకు నా కన్నా మంచి అల్లుడు దునియా మొత్తం తిరిగిన యాడ దొరకడే..........

సినిమా చూపిస్తా మామ...నీకు సినిమా చూపిస్తా మామ... సీను సీను కి నీతో.....సీటి కొట్టిస్త మామ.....

పల్లవి:

అ : గళ్ళ బట్టి గుంజుతాంది దీని సుపే....లొల్లి పెట్టి సంపుతాంది దీని నవ్వే....

కత్తిలాగా గుచ్చుతాంది దీని సోకే......

ఆ: ఎ...డప్పుగొట్టి పిలవవట్టే వీని తీరే... నిప్పు పెట్టి కాల్చబట్టే వీడి పోరే....

కొప్పువూడ గొట్టవట్టే వీడి జోరే....

అ: మామ దీన్ని చూడకుంటే మన్ను దిన్న పాములెక్క మనసు పండవట్టే......

ఆ: అయ్యా వీన్ని సుడగానే పొయ్యి మీద పాలలెక్క దిళ్ళు పొంగవట్టే.......

అ: దీన్ని బుంగమూతి సూత్తే నాకు పండు తిన్న కోతి లెక్క సిందులెయ్య బుద్ధి వుట్టె....

//సినిమా చూపిస్తా మామ// కో: ఒ..జింగిలాలో జియ్యాలో.... ఒ..జింగిలాలో జియ్యాలో....//2//

చరణం:1

అ: మామ నీ బిడ్డ వచ్చి తగిలినంకనే లవ్వు దర్వాజా నాకు తెరుచుకున్నదే....

ఆ: ఒ..రయ్య గీ పోరగాడు నచ్చినంకనే నన్నీ బద్మషి బుద్ధి సుట్టుకున్నదే.....

అ: పట్టు పట్టేసనే కుట్టేసనే పాగాల్లాన్ని చేసెనే.... సుట్టూత బొంగరంలా తిప్పవట్టెనే...

సిట్టూరు కొమ్మ మీద కూకబెట్టనే... మిట్టాయి తిన్నంత తీపి పుట్టెనే సందులల్ల దొంగ లెక్క తిప్పవట్టేనే...

దీన్ని బుంగమూతి సూత్తే నాకు బంగు తిన్న కోతి లెక్క సిందులెయ్య బుద్ధి వుట్టె....

//సినిమా చూపిస్తా మామ//

కో:

ఏక్.దో..తీన్...చార్...పాంచ్ పటనా మామ నీకు ముందుంది పుంగి బజానా....

పుంగి బజానా....పుంగి బజానా.... || 3 ||

www.telugulyrics.org



Contributed By: Veena Usha Kiran P